ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక





చెరువులోకి మురికి నీరు

ప్రైవేటు వ్యక్తులకు సహకారమా ?

గుండ్లపోచంపల్లి మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధుల తీరుపై ముదిరాజ్ సంఘం ఆగ్రహం

# ఇదేంటి కమిషనర్ సార్..

**మేడ్చల్, ఆగస్టు 24 (ప్రజాస్వరం) :**
కంచే చేను మేసినట్లు ఉంది గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కార్యాలయం పరిస్థితి. మురికి నీరుతో చెరువులను కాలుష్యం చేయకుండా అడ్డుకోవాల్సిన మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులే, ప్రైవేటు వ్యక్తులకు సహకరిస్తూ చెరువులను కాలుష్యం చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. చెరువులో మురికి నీరు కలవడం వల్ల దోమలు వ్యాప్తి చెంది ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని ఆరోపణలు గుప్పుమంటున్నాయి.

**ఆ కాంప్లెక్స్ పైన ఎందుకంత ప్రేమ..**

గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయం పరిధిలోని కండ్లకోయ చౌరస్తాలో గల మైల్ స్టోన్స్ కమర్షియల్ కాంప్లెక్స్ పైన మున్సిపల్ అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎందుకంత ప్రేమ అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. మైల్ స్టోన్ కమర్షియల్ కాంప్లెక్స్ వారు ఇలాంటి అనుమతులు తీసుకోకుండా ఆ కాంప్లెక్స్ నుంచి వచ్చే మురుగు నీటిని కండ్లకోయ చెరువు ( పోల్కమ్మ కుంట ) లో కలిపి చెరువును కాలుష్యం చేస్తున్నారని ముదిరాజ్ సంఘం, కండ్ల కోయ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీనిని అడ్డుకోవాల్సిన మున్సిపల్ అధికారులు, పాలకవర్గ సభ్యులు మైల్ స్టోన్స్ కమర్షియల్ కాంప్లెక్స్ కు సహకరిస్తున్నారని ప్రజల ఆరోపిస్తున్నారు. చెరువును కలుషితం కాకుండా చూడాల్సిన మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు మైల్ స్టోన్స్ కమర్షియల్ కంప్లెస్ కు సహకరించడం ఎంతవరకు సబబు అని ముదిరాజ్ సంఘం ప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంలో విచారణ జరిపి మైల్ స్టోన్స్ కమర్షియల్ కాంప్లెక్స్ కు సహకరిస్తున్నా వారిపై చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ సంఘం ప్రతినిధులు ప్రజలు జిల్లా కలెక్టర్ ను కోరారు.

# చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

**మేడ్చల్, ఆగస్టు 24 (ప్రజా స్వరం) :**
తెలంగాణ భూ హక్కుల రికార్డు చట్టం ముసాయిదా (2024)పై మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా కలెక్టరేట్‌లో శనివారం చర్చా కార్యక్రమం, అభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి పాల్గొని అభిప్రాయాలను తెలిపారు. భూ హక్కుల రికార్డు చట్టం పటిష్టంగా అమలు చేయాలన్నారు. ప్రభుత్వం పట్ల ప్రజలలో నమ్మకం పెంపొందించాల్సిన అవసరం అధికారులపై వుందన్నారు. అందుకు అవసరమైన సూచనలు, సలహాలు ఇచ్చారు.



# మెగా లోక్ అదాలత్ కు విశేష స్పందన

**మేడ్చల్, ఆగస్టు 24 (ప్రజా స్వరం) :**
మేడ్చల్, జీడిమెట్ల అల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన మెగా లోక్ అదాలత్‌కు విశేష స్పందన లభించింది. మేడ్చల్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో శనివారం లోక్ అదాలత్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ జీడిమెట్ల అల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను పరిష్కరించారు. మూడు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో పరిధిలో నమోదైన 520 కేసులను పరిష్కరించారని మేడ్చల్ ట్రాఫిక్ సీఐ హనుమాన్‌గౌడ్ తెలిపారు.



# ఓపెన్ స్కూల్‌లో దరఖాస్తులకు అహ్వానం

**వికారాబాద్, ఆగస్టు 23 (ప్రజాస్వరం) :**
ఓపెన్ స్కూల్ ద్వారా దూరవిద్య మాధ్యమంలో పదోతరగతి, ఇంటర్మీడియట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కోఆర్డినేటర్ వెంకటయ్య తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) వికారాబాద్ పాఠశాలలో ప్రవేశాలు కల్పించామన్నారు. ఆగస్ట్ 31వ తేదీ వరకు పదో తరగతిలో అడ్మిషన్ పొందేందుకు విద్యార్థులు 14 సంవత్సరాలు, ఇంటర్ విద్యార్థులు 15 సంవత్సరాలు నిండి ఉండాలని ఆయన తెలిపారు. అదే విధంగా సప్లమెంటరీ విద్యార్థులు ఈ నెల ఆగస్టు 30 తేదీ వరకు ఫీజు చెల్లించాలన్నారు. 25 రూపాయల ఫైన్‌తో సెప్టెంబర్ 4వ తేదీ, 50 రూపాయల ఫైన్‌తో సెప్టెంబర్ 9 వరకు చెల్లించాలన్నారు. వివరాలకు 9502863645 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.



# అబద్ధపు ప్రకటనలను ఖండిస్తున్నాం

జిల్లా సీపీఐ ఎంఎల్ ప్రతిఘటన పార్టీ

**మేడ్చల్, ఆగస్టు 24 (ప్రజాస్వరం) :**
సీపీఐ ఎంఎల్ ప్రతిఘటన పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుపై వస్తున్న అబద్ధపు ప్రకటనలను ఖండిస్తున్నామని జిల్లా సీపీఐఎంఎల్ ప్రతిఘటన పార్టీ ప్రకటించింది. మేడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లి పార్టీ ఆఫీసులో పివైఎల్ మన్నె ప్రకాష్ అధ్యక్షతన సీపీఐ ఎంఎల్ ప్రతిఘటన పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ కామ్రేడ్ మధుపై బాలాజీనగర్‌కు సంబంధించిన ప్రతిఘటన మాజీ కార్యదర్శి షేక్షావలి, పివై ఏళ్ళు బానోత్ సంతోష్ చేస్తున్న అబద్ధపు ప్రకటనలు ఇకనైనా మానుకోవాలని హెచ్చరించారు. ఇటీవల కాలంలో సీపీఎంఎల్ రామచంద్రవర్గం, సీపీఐ ఎంఎల్ క్రాంతి వర్గం ఈ ఇద్దరు వ్యక్తులు అందులో వెళ్లిపోయి ఒకే పార్టీగా సీపీఐఎంఎల్ చంద్ర పుల్లారెడ్డి పార్టీగా ఏర్పర్చుకున్నామన్నారు. ప్రతిజ్ఞ పార్టీని పూర్తిగా నిర్మూలించే ప్రతిఘటన ఉద్యమంలో పనిచేస్తున్న ప్రజా సంఘాల నాయకులపై అనవసరమైన స్టేట్మెంట్లు ఇస్తున్న షేక్షావలి మనోజ్ సంతోషం ఇకనైనా తమ పద్ధతులు మార్చుకోవాలని, మార్చుకొని పక్షంలో ప్రజా కోర్టులో శిక్ష తప్పదని హెచ్చరించారు. నాటి సీపీఎంఎల్ చంద్ర పుల్లారెడ్డి చేపట్టిన వట్టి గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాలు ఆయన ఆశయాలను పార్టీగా ప్రజాసంఘాలుగా జెండాని భుజాన వేసుకుని నడుస్తున్న కార్యకర్తలపై నాయకులపై తప్పుడు ప్రచారం చేస్తున్న షేక్షావలి మనోజ్ సంతోష్ తన పద్ధతిని మార్చుకోవాలని సూచించారు. ప్రతిఘట ఉద్యమం నుండి వెళ్లిపోయిన షేక్షావలి బానోత్ సంతోష్ మాజీలుగా కొనసాగుతూ ప్రతిఘటన పార్టీ పేరు చెప్పుకుంటూ అక్రమ చెందాలకు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఐఎంఎల్ ప్రతిఘటన పార్టీ అధికార ప్రతినిధి ఎస్‌కే సైదులు, ప్రగతిశీల మహిళా సంఘం పీవో డబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి భూనుగుల లలిత, తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి రాము, అరుణోదయ సంస్కృతిక సమైక్య రాష్ట్ర కార్యదర్శి జీవన్ తదితరులు పాల్గొన్నారు.




# బఫర్ జోన్‌లో నిర్మాణం

**మేడ్చల్, ఆగస్టు 23 (ప్రజా స్వరం) :**
ఘట్‌కేసర్ మండలం కొర్రేముల రెవిన్యూ పరిధిలోని వెంకటాపూర్ గ్రామ నాడం చెరువు బఫర్ జోన్‌లో అనురాగ్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్, గాయత్రి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టారని ఇరిగేషన్ శాఖ ఏఈ పరమేష్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వారిపై పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ప్రభుత్వ భూములు, శిఖం, బఫర్ జోన్ వంటి పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అక్రమ నిర్మాణాల తొలగుంపులు జరుగుతుండగా నగరంలో హైడ్రా అనుసరిస్తున్న సమయంలో ఈ కేసు నమోదు కావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలి

సీఎం కార్యదర్శి మానికా రాజ్

**వికారాబాద్, ఆగస్టు 24(ప్రజా స్వరం) :**
ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని ముఖ్యమంత్రి కార్యదర్శి మానికారాజ్ తెలిపారు. శనివారం కడ కార్యాలయంలో ప్రజల నుండి 874 వివిధ అంశాలపై వచ్చిన దరఖాస్తులపై శాఖల వారిగా వికారాబాద్, నారాయణపేట జిల్లా కలెక్టర్‌లు ప్రతీక్ జైన్, శిక్తా పట్నాయక్‌లతో కలిసి సీఎం కార్యదర్శి మానికారాజ్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారించేందుకు అధికారులు అధిక ప్రాధాన్యత కల్పించాలన్నారు. అధికారులు రోజు వారీ కార్యక్రమాలను ఎప్పుడికప్పుడు సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఉద్యోగుల విధానంలో మార్పులు రావాలని, జిల్లా అధికారులు వారంలో కనీసం 3 రోజులు తప్పనిసరిగా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు సమయ పాలన పాటించాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆర్ అండ్ బి, రవాణా, పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను గుర్తించి ప్రమాదల నివారించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. సెప్టెంబర్ 30వ తేదిలోపు విద్యుత్తు సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా విద్యుత్‌ను అందించాలని తెలిపారు. ట్రాన్స్ ఫార్మర్స్ నిమితం వచ్చిన అర్జీలను పరిశీలించి సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

**గ్రీవెన్స్ యాప్‌పై శిక్షణ...**

కడ కార్యాలయంలో గ్రీవెన్స్ రిపోర్ట్‌లను తెలుసుకునేందుకు గ్రీవెన్స్ ఆప్‌లో అర్జీలను ఎలా అప్లోడ్ చేయాలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని కార్యదర్శి తెలిపారు. ఈ యాప్ ద్వారా సమస్య స్థితి గతులు, సమస్య పరిష్కారం అయ్యింది లేనిది తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. సమావేశంలో వికారాబాద్, నారాయణపేట్ ఎస్పీలు నారాయణరెడ్డి, యోగేష్ గౌతం, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్‌లు ఉమా హారతి, గరిమ నరుల, కడ ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



# అడవుల అభివృద్ధిలో బీట్ ఆఫీసర్ల పాత్ర కీలకం

**వికారాబాద్, ఆగస్టు 23(ప్రజాస్వరం) :**
తెలంగాణ ఫారెస్ట్ అకాడమీ దూలపల్లి లో శిక్షణ పొందుతున్న 33 మంది ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు వారి ఫీల్డ్ శిక్షణలో భాగంగా శనివారం వికారాబాద్ జిల్లాలో అటవీ శాఖ చేపట్టిన వివిధ పనులను సందర్శించారు. వృత్తి శిక్షణలో భాగంగా ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు అనంతగిరి రిజర్వ్ ఫారెస్ట్ ఇక్కడ అభివృద్ధి చెందుతున్న టూరిజం పార్కింగ్, ట్రెక్కింగ్ ఏరియా వాచ్‌టవర్ గ్రాస్ ల్యాండ్ ఏరియా మొదలైన ప్రాంతాలను స్టడీ చేశారు. జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్ అటవీ భూముల సంరక్షణలో అడవుల అభివృద్ధిలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు ప్రధానమైన పాత్ర పోషిస్తారు అని అన్నారు.ఈ క్రమంలో బీట్ ఆఫీసర్ల పై వత్తిడి ఎక్కువగా ఉంటుంది అని అన్నారు. ఈ వృత్తిపరమైన వర్తిరులను అధిగమించడానికి అటు సమాజంలోని వ్యక్తులతో పాటు తన సహచరులతో తన పైన ఇతరుల ఇతర అధికారులతో ఆరోగ్యకరమైన సంబంధాలు నెలకొల్పుకోవాలి అన్నారు. ఒక్కొక్క ప్రాంతంలోని అడవులకు ఒక్కొక్క ప్రత్యేకత ఉంటుంది అని దానిని బీట్ ఆఫీసురే గుర్తించాలి మరియు ఆ ప్రత్యేకతను సంరక్షించాలి అప్పుడే ఆ ప్రాంతంలో గల జీవ వైవిద్యాన్ని కాపాడవచ్చు అని అన్నారు. ప్రస్తుతం ఉన్న సమయంలో భారతదేశంలో జనాభా పెరగడంతో పాటు ఫారెస్ట్ భూములపైన తీవ్రమైన వత్తిడి ఉంది దీనిని దృష్టిలో ఉంచుకొని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు తమ విధులను నిర్వర్తించాలి అన్నారు. కార్యక్రమంలో వికారాబాద్ ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్యామ్ కుమార్, వికారాబాద్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ అరుణ తెలంగాణ ఫారెస్ట్ అకాడమీ అసిస్టెంట్ పోస్ట్ డైరెక్టర్ సుభాష్ చంద్ర యాదవ్ పాల్గొన్నారు.

